ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 255 | పేజీలు: 4 | వెల: రూ.3/- శనివారం 21 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## తెలంగాణ ప్రభుత్వం
# మరో సంచలన నిర్ణయం

- ధరణి పేరుతో జరిగిన అక్రమాలపై విచారణకు ఆదేశం
- ఫోరెన్సిక్ విచారణ చేస్తున్నట్టు సభలో మంత్రి పొంగులేటి వెల్లడి
- లక్షన్నర కోట్ల విలువైన భూముల గోల్ మాల్
- ధరణిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తాం
- బీఆర్ఎస్ అస్మదీయులకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు
- నలుగురు వ్యక్తుల పేర్ల మీద భూముల బదలాయింపు
- ఇరవై ఐదు వేల ఎకరాల అసైన్డ్ భూముల బదలాయింపు
- ధరణి పేరుతో నిరుపేదల ఆస్తులు కొల్లగొట్టారు
- ఇబ్రహీంపట్నం పరిధిలో 10 వేల ఎకరాలు అన్యాక్రాంతం
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ప్రత్యేక సిట్ నియమించే అవకాశం
- భూభారతిపై చర్చించకుండా అడ్డు
- బిఆర్ఎస్ సభ్యుల తీరు దారుణం
- ప్రజలు బుద్ధి చెప్పినా మారని వైఖరి
- మండిపడ్డ మంత్రి పొంగులేటి



హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ధరణి పోర్టల్ తీసుకొచ్చి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే ఈ చట్టాన్ని రద్దు చేసి భూ భారతీ తీసుకొచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ధరణి అక్రమాలపై దృష్టి పెట్టింది. ఈ చట్టం పేరుతో చేసిన కబ్జాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు ఫోరెన్సిక్ విచారణ చేస్తున్నట్టు సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. 'ధరణి'పై పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 1 లక్షా 50 వేల కోట్ల విలువ చేసే భూములు చేతులు మారాయని మంత్రి పొంగులేటి ఆరోపించారు. లిటిగేషన్‌లో ఉన్న భూములను పార్టీ-బీ లో పెట్టి ఆ భూములను సక్రమం చేసుకున్నారని దోచిన భూములను బీఆర్ఎస్ నేతలు తమ అస్మదీయులకు విచ్చలవిడిగా రిజిస్ట్రేషన్లు చేశారన్నారు. కొన్నిచోట్ల భూములకు యజమానులు ఇక్కడ లేరని .. దేశ విభజన సమయంలో

..మిగతా 2లో



## కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఊరట
### పది రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు
### కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు

హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం): తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరపు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. ఈ నేపథ్యంలో పై హైకోర్టులో విచారణ జరిగింది. పది రోజుల వరకూ కేటీఆర్ ను అరెస్టు చేయవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 27వ తేదీకి వాయిదా వేసింది. క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదులు హోరాహోరీగా వాదనలు వినిపించారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు లాయర్ సుందరం వాదించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో స్పాన్సర్ వెనక్కి జరిగినప్పుడు... ఈవెంట్ నిర్వహించకపోతే హైదరాబాద్ ఇమేజ్

..మిగతా 2లో



## మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం
### ప్రస్తుతం 3 కోచ్‌లతో నడుస్తోన్న హైదరాబాద్ మెట్రో రైల్
### 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్న ప్రభుత్వం
### అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన
### ఎల్ అండ్ టీతో సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడి

హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం): హైదరాబాద్ మెట్రో రైలు కొద్దికాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది. ట్రాఫిక్, కాలుష్య రహితమైన ప్రయాణాన్ని అందిస్తూ విభిన్నవర్గాలకు చేరువైంది. ప్రయాణికులకు మెరుగైన రవాణా అందిస్తూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. నిత్యం 5 లక్షల మందికి పైగా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తోంది హైదరాబాద్ మెట్రో. ఏడేళ్లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ మెట్రో ఎన్నో మైలురాళ్లను క్రియేట్ చేసింది. ఏడేళ్ల క్రితం భారత ప్రధాన మంత్రి

..మిగతా 2లో

## ఈ కార్ రేస్‌పై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధం
### బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం.. బీఆర్ఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్



హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం): తెలంగాణలో ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసిన నేపథ్యంలో సంచలనం రేకెత్తిస్తోంది. గత 2 రోజులుగా ఈ వ్యవహారం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా, తెలంగాణ అసెంబ్లీలో ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ వ్యవహారంలో చర్చించేందుకు రావాలన్న కేటీఆర్ సవాల్‌పై స్పందించారు. ఈ కార్ రేస్‌పై సభలో చర్చించాలని కేటీఆర్ ఇంతకాలం ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. 'ఈ కార్ రేస్ ప్రతినిధులు వచ్చి నన్ను కలిశారు. రూ.600 కోట్లు పెండింగ్ నిధులు రావాల్సి ఉంది. ఇవ్వమని అడిగారు. మీరు ఊ.. అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారు. ఎఫ్ఈవో ప్రతినిధులు వచ్చి కలిసిన తర్వాతే ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.' అని రేవంత్ వెల్లడించారు. 'హెచ్ఎండీఏ ఖాతాలోని రూ.కోట్ల నిధులు లండన్‌లోని కంపెనీకి నేరుగా ఎలా వెళ్తాయి.?. నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ.600 కోట్లు. మిగతా డబ్బు కోసం వాళ్లు వచ్చినప్పుడే ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఓఆర్ఆర్ అమ్మినా.. హెచ్ఎండీఏ నిధులు కాజేసినా.. అడగవద్దన్నట్లు మాట్లాడుతున్నారు. నేను జాగ్రత్త పడడం వల్ల రూ.450 కోట్లు మిగిలాయి. ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై ఏసీబీ విచారణ సాగుతోంది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ సాగుతోంది కాబట్టి ఎక్కువ వివరాలు వెల్లడించలేను. న్యాయపరంగా చిక్కులు లేకుంటే ఈ వ్యవహారంపై ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చకు సిద్ధం. అవసరమైతే బీఆర్ఎస్ కార్యాలయానికి వెళ్లైనా చర్చిస్తాం. రూ.55 కోట్లు చిన్న విషయం కాదు.' అని రేవంత్ పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌ది కచరా గవర్నమెంట్
### ధరణిని వారి కుటుంబం కోసం తెచ్చారు
### భూములపై ఆడిటింగ్ చేయాలన్న పట్టించుకోలే
### అసెంబ్లీలో బిఆర్ఎస్ తీరుపై మండిపడ్డ అక్బరుద్దీన్



హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం): ధరణి ఓ కుటుంబం కోసం తెచ్చిందని, దాంతో ప్రజలు ఎలాంటి లబ్ది పొందలేదని ఎంఐఎం సభ్యుడు అక్బరుద్దీన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించడంతో సభలో కాసేపు గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. భారాస సభ్యుల తీరును ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ తప్పుబట్టారు. ఈ రోజు సభలో జరిగింది పదేళ్ల భారాస పాలనను తెలియజేస్తోందని వ్యాఖ్యానించారు. సభ్యులు ప్రజల సమస్యలు ప్రస్తావించేందుకు సభకు వస్తారని.. ఇలా ఆందోళన చేసేందుకు కాదన్నారు. పదేళ్ల భారాస పాలన.. కచరా గవర్నెన్స్ అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.'ఇవాళ సభలో జరిగింది భారాస సంస్కృతికి నిదర్శనం.



## భూభారతిపై చర్చించకుండా అడ్డు
### బిఆర్ఎస్ సభ్యుల తీరు దారుణం

హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం): గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా భారాస సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో భూ భారతి బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఫార్ములా ఈ-రేసు అంశంపై చర్చకు భారాస సభ్యులు పట్టుబట్టడంతో పాటు స్పీకర్ పోడియం వైపు దూసుకెళ్లేందుకు యత్నించారు. ఈ క్రమంలో వారి ఆందోళనల మధ్యే భూ భారతి బిల్లుపై పొంగులేటి తన ప్రసంగాన్ని కొనసాగించారు. 'భారాస సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. సభలో గూండాగిరి, దౌర్జన్యం, రౌడీయిజం లేకుండా స్పీకర్ చర్యలు చేపట్టాలి. భారాస హయాంలో తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ తప్పులతడకగా

..మిగతా 2లో

## మానవ తప్పిదం వల్లే కూలిన హెలీకాప్టర్
### బిపిన్ రావత్ మృతిపై రిపోర్టు



న్యూఢిల్లీ, డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం): త్రివిధ దళాధిపతి జనరల్ బిపిన్ రావత్ ప్రయాణిస్తున్న ఎంఐ 17 వీ5 హెలికాప్టర్ 2021 డిసెంబర్ 8వ తేదీన ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఆ ఘటనలో మొత్తం 12 మంది మరణించారు. బిపిన్ రావత్ భార్య మధులిక రావత్ కూడా ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. తమిళనాడులోని కూనూరులో ఆ ఘటన జరిగింది. ఆ ప్రమాదం పట్ల రక్షణశాఖ స్థాయి సంఘం కమిటీ నివేదికను తయారు చేసింది. ఆ నివేదికను గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మానవ తప్పిదం వల్ల ఎంఐ-17 హెలికాప్టర్ కూలినట్లు రిపోర్టులో వెల్లడించారు. 2017 నుంచి 2022 వరకు భారతీయ వైమానిక దళానికి చెందిన 34 ప్రమాదాలు జరిగినట్లు స్టాండింగ్ కమిటీ రిపోర్టులో పేర్కొన్నారు. ఇక 2021-2022లో జరిగిన 9 ప్రమాదాల్లో.. డిసెంబర్ 8వ తేదీన మానవ ప్రమాదం వల్ల ప్రమాదం జరిగినట్లు తెలిపారు.



కేంద్ర హెూం శాఖ మంత్రి అమీషా వ్యాఖ్యలను నిరసిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిఐటియు నాయకులు

# అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలి

### ఆయనపై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలి

### అంబేద్కర్ కే కాదు దేశానికి అవమానమే.. కేవిపిఎస్, సిఐటియు భారీ నిరశన

రాజేంద్రనగర్, డిసెంబర్ 20(ప్రభాత ఉదయం) రాజ్యాంగ నిర్మా త అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని అతని పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ భారీ నిరసన చేపట్టింది .అమిత్ షా ఖబడ్దార్ , అంబేద్కర్ జిందాబాద్ రాజ్యాంగం వర్ధిల్లాలి అంటూ సిఐటియు,కేవీపీఎస్ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శుక్రవారం కాటేదాన్ సెంటర్ వద్ద సిఐటియు, కేవిపిఎస్ ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ ప్లకార్డులు జెండాలు చేబూని భారీ నిరసన చేపట్టి అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీసీ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు జి.ఎం. కురుమయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిఐటి యు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం చంద్రమోహన్ ప్రసంగించారు. వారు మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పై అమిత్ షా అహంకారపూరితమైన , తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడుతూ, భారతదేశ లౌకిక ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని,అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమన్నారు భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారన్నారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవుతున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారని చెప్పారు భారత ప్రజలపై మనువాద భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయని చెప్పారు అమిత్ షా, బిజెపి పార్టీ వారి ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువైందన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్/బిజెపి తరచుగా వ్యక్తం చేసే అసహనం, భారతదేశంలో సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబే ద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు, ఆదర్శాల పట్ల వారి లోతైన ద్వేషాన్ని వెల్లడిస్తుంద న్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పే వరకు అన్ని సామాజిక ప్రజాసంఘాలతో కలిసి నిరసనలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సిఐటియు నాయకులు స్వామి,వెంకటయ్య, తిరుమల్ , రాజేంద్రనగర్ బీసీ డబ్ల్యూ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.




# సమగ్ర ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి

కొత్తకోట, డిసెంబర్ 20(ప్రభాత ఉదయం) సమగ్ర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలంటూ కొత్తకోట మండలం అముడబాకుల గ్రామంలో కేజీబీవీ పాఠశాల ముందు విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మొగిలి, మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఈనెల 6 నుండి సమ్మె చేస్తున్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బోధన సిబ్బంది కాంటాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ బోధ నేతల సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. ఈ సమ్మె వల్ల విద్యార్థులకు బోధనపరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు సమ్మెలో పాల్గొన్న నేపథ్యంలో విద్య బోధన కుంటుపడింది చెప్పారు. విద్యార్థులకు తక్షణమే తరగతులు నిర్వహణ జరిగేలా చూడాలని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడకుండా తక్షణమే సమస్యలకు పరిష్కరించి ఉపాధ్యాయులు విధులకు హాజరయ్యే విధంగా చూడాలి కోరారు. ప్రభుత్వం స్పందించి ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10. లక్షలు, ఆరోగ్యశ్రీ బీమా 5 లక్షల సౌకర్యం,విద్యాశాఖ నియామకంలో వెయిటేజ్, 51సంవత్సరాల, నుండి పదవి విరమణ ఉన్నవారికి బెనిఫిట్ కింద20,లక్షలు,ప్రభుత్వం గుర్తింపు కార్డును జారీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు.నిఖిల్. పాఠశాల బాలికలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం

మొదటి పేజీ తరువాయి...

పాకిస్తాన్ వెళ్లిపోయారని, అధికారులు నో అబ్జెక్షన్ అని చెప్పారంటూ ఆ భూములను కూడా కాజేశారని పేర్కొన్నారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తులు మీద మాత్రమే బదలాయింపు అయిందని ఆరోపించారు. ధరణి పేరుతో నిరుపేదల ఆస్తులను కూడా కొల్లగొట్టారన్నారు. అలాగే ధరణి వల్ల సుమారు 25 వేల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతమయ్యాని ప్రభుత్వం భావిస్తోంది. ఒక్క ఇబ్రహీంపట్నం పరిధిలోనే 10 వేల ఎకరాలు అన్యాక్రాంతం చేశారని ప్రభుత్వ వర్గాలంటున్నాయి. అక్కడ ఎకరా రూ.10 కోట్ల విలువ ఉంటుందని న్యాక్రాంతమైన 25 వేల ఎకరాల భూముల మొత్తం విలువ రూ.2.50 లక్షల కోట్లుగా అంచనా వేస్తున్నారు. ధరణి ముసుగులో జరిగిన భూ అక్రమనలన్నీ బయట పెడతామని, దీని వెనకాల ఎంత పెద్దవారున్నా వదిలే ప్రసక్తేలేదని ఇప్పటికే పలు సందర్భాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. గత పదేళ్లలో చోటు చేసుకున్న భూ ఆక్రమణల మీద సమగ్ర విచారణ చేయడానికి సిట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అసెంబ్లీలో దీనిపై ప్రకటన చేయలేదు కానీ రేపో మాపో ఉత్తర్వులు జారీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుకోకుండా భారాస సభ్యులు వక్రబుద్ధితో వ్యవహరిస్తున్నారని తెలంగాణ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. 'భారాస సభ్యులు భూ భారతి బిల్లును ఆమోదించకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. వారి తీరు సభ్యసమాజం సిగ్గుపడేలా ఉంది. సభలో గూండాగిరి, దౌర్జన్యం, రౌడీయిజం లేకుండా స్పీకర్ చర్యలు చేపట్టాలి. భారాస హయాంలో తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్ తప్పులతడకగా ఉందని కేసీఆర్‌కు తెలుసు. ఆయన 80వేల పుస్తకాలు చదివారు. పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి ధరణి పోర్టల్ రూపొందించారని అనుకునేవాళ్లం. ఆ చట్టానికి మూడేళ్లకే వందేళ్లు నిండాయి. ఇందిరమ్మ రాజ్యంలో 1971లో చేసిన చట్టం.. 49 ఏళ్లుగా ప్రజల్లో ఉంది. భూ భారతి బిల్లుకు సంబంధించి భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అనేక సూచనలు ఇచ్చారు. ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టినప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సూచనలు చేస్తారని ఆశించాం. అవి చట్టంలో పొందుపరచాలని భావించాం. కేసీఆర్ రాలేదు.. సభలో ఉన్నవాళ్లు ఈరకంగా గొడవ చేస్తున్నారు. భారాస చిల్లర వేషాలను ప్రజలు హర్షించరు' అని పొంగులేటి వ్యాఖ్యానించారు. అంతకుముందు హరీశ్‌రావు తీరుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస సభ్యుల ఆందోళన సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. 'హరీశ్‌రావు తీరు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేలా ఉంది. సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. భూ భారతి ముఖ్యమైన బిల్లు. ప్రజలకు సంబంధించిన బిల్లులపై చర్చల సమయంలో ఇలా ప్రవర్తించడం సరికాదు. ఈ బిల్లు ఇష్టం లేదా? రైతులకు సాయం చేయడం ఇష్టం లేదా?'అని స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులతో

# సందడిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం



సందడిగా వ్యవసాయ విశ్వవిద్యాలయం



వజ్రోత్సవ లోగో



విద్యార్థులు



మాజీ డీన్ డాక్టర్ ఎం సుదర్శన్ రెడ్డి

రాజేంద్రనగర్, డిసెంబరు20 (ప్రభాత ఉదయం): వ్యవసాయ విశ్వద్యాలయం వజ్రోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. రైతులు, వ్యవసాయ విద్యార్థులు, శాస్త్రవేత్తలు ఈ సమావేశాలలో పాల్గొన్నారు. కిసాన్ మేళా తో రైతులకు వ్యవసాయ సమాచారాన్ని అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1964లో రాజేంద్రనగర్ లో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం (ఏపీఏయు) పేరుతో ఏర్పాటై నేటికి 60 సం వత్సరాలు పూర్తి చేసుకున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం శుక్ర, శని వారాలలో వత్రోత్సవాలను జరుపుకుంటుంది. ఈ విశ్వవిద్యాలయంకు 1996లో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు రైతు నాయకులు ఆచార్య ఎన్జీ రంగా పేరును పెట్టారు. తెలంగాణ ఏర్పడ్డాక 2014లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంగా పేరు మార్చారు

### వ్యవసాయ విశ్వవిద్యాలయంతో 42 సంవత్సరాల అనుబంధం ఉంది: మాజీ డీన్ డాక్టర్ ఎం.సుదర్శన్ రెడ్డి :

వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉంది. 1967-71 వరకు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చరల్ పూర్తి చేశాను.



కిసాన్ మేళ లో స్టాల్ లను తిలకిస్తున్న రైతులు..



మాట్లాడుతున్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

అప్పట్లో వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశాను. 1975 లో వర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగంలో చేరాను. ఏడు సంవత్సరాలు ప్రతిష్టాత్మకమైన విస్తరణ విద్యా సంస్థ (ఈఈఐ) కి ప్రిన్సిపాల్ గా పనిచేశాను. అనంతరం వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ అగ్రికల్చర్ గా బాధ్యతలు చేపట్టాను. 2006లో జరిగిన 93వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ కు కన్వీనర్ గా వ్యవహరించాను. ఐసీఏఆర్ కు చెందిన ఫోర్త్ డీన్స్ కమిటీకి కన్వీనర్ గా కూడా పనిచేశాను. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ టీచింగ్ అసోసియేషన్ కు సుదీర్ఘ కాలం పాటు ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షునిగా కొనసాగాను. ఈ విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా, ఉద్యోగిగా, ప్రిన్సిపాల్ గా, డీన్ గా పలు హెూదాలలో 42 సంవత్సరాల పాటు పనిచేశాను. 2009 లో పదవీ విరమణ పొందిన తాను ఆ తర్వాత నల్గొండలో గల స్వామి రామానంద తీర్థ గ్రామీణ విశ్వవిద్యాలయంకు 2009-12 వరకు వ్యవసాయ పట్టభద్రుల నుంచి మొదటి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టాను. వ్యవసాయ విశ్వవిద్యాలయం తనకు ఎంతగానో గుర్తింపునిచ్చింది. ఆ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకలలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది.

# భూభారతిపై చర్చించకుండా అడ్డు

మొదటి పేజీ తరువాయి...

ఉందని కేసీఆర్‌కు తెలుసు. ఆయన 80వేల పుస్తకాలు చదివారు. పుస్తకాలను క్షుణ్ణంగా పరిశీలించి ధరణి పోర్టల్ రూపొందించారని అనుకునేవాళ్లం. ఆ చట్టానికి మూడేళ్లకే వందేళ్లు నిండాయి. ఇందిరమ్మ రాజ్యంలో 1971లో చేసిన చట్టం.. 49 ఏళ్లుగా ప్రజల్లో ఉంది. భూ భారతి బిల్లుకు సంబంధించి భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అనేక సూచనలు ఇచ్చారు. ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టినప్పుడు ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా సూచనలు చేస్తారని ఆశించాం. అవి చట్టంలో పొందుపరచాలని భావించాం. కేసీఆర్ రాలేదు.. సభలో ఉన్నవాళ్లు ఈరకంగా గొడవ చేస్తున్నారు. భారాస చిల్లర వేషాలను ప్రజలు హర్షించరు' అని పొంగులేటి వ్యాఖ్యానించారు. అంతకుముందు హరీశ్‌రావు తీరుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భారాస సభ్యుల ఆందోళన సందర్భంగా స్పీకర్ మాట్లాడారు. 'హరీశ్‌రావు తీరు రాష్ట్ర ప్రజలకు తీరని అన్యాయం చేసేలా ఉంది. సభను తప్పుదోవ పట్టించడం సరికాదు. భూ భారతి ముఖ్యమైన బిల్లు. ప్రజలకు సంబంధించిన బిల్లులపై చర్చల సమయంలో ఇలా ప్రవర్తించడం సరికాదు. ఈ బిల్లు ఇష్టం లేదా? రైతులకు సాయం చేయడం ఇష్టం లేదా?'అని స్పీకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బాలుడ్ని కిడ్నాప్ చేసి చంపేశాడు

### తన్న అన్న చావుకు కారణమంటూ... బాలుడ్ని చంపేసి... తాను ఆత్మహత్య

### సిసి కెమెరాలు, సెల్ పోన్ ఆదారంగా ట్రేస్ చేసిన పోలీసులు

### బావిలో నుంచి ఇద్దరి మృతదేహాలు వెలకితీత



పవన్ కుమార్ (ఫైల్ పోటొ)



గోవింద్ (ఫైల్ పోటొ)

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(ప్రభాత ఉదయం)ఓ అనుమానం అభం శుభం తెలియని పసివాడ్ని చంపేసింది. మూడ నమ్మకాల నెపంతో ఓ బాలుడ్ని చంపేసి తాను ఆత్మహత్య చేసుకున్న ఘటన కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో చోటు చేసుకుంది. తన అన్న చావుకు ఆ బాలుడి కుటుంబ సభ్యులే కారణమంటూ అనుమానంతో ఈ కక్ష సాధింపు చర్యకు పాల్పడినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తన చిన్నాన్న కుమారుడికి మాయమాటలు చెప్పి బైక్ పై తీసుకెళ్లి ఎవరు లేని చోట గొంతు నులిమి పాడు పడిన బావిలో పడేశాడు. ఆ తర్వాత తాను బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. గురువారం పాఠశాల నుంచి ఇంటికి రావల్సిన బాలుడు రాకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న కేటిదొడ్డి పోలీసులు సిసి కెమెరాలు, సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా ట్రేస్ చేయగా కర్ణాటక రాష్ట్రం యాపల్ దిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో గల సోలార్ పవర్ ప్రాజెక్టు వద్ద చివరి లోకేషన్ గుర్తించారు. ఆ ప్రాంతంలో వెతకగా పాడు పడిన బావిలో నుంచి వారిద్దరి మృతదేహాలను గుర్తించి, బయటకు తీసారు. దీంతో ఆ ఇద్దరు కుటుంబ సభ్యులలోనే కాక గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

### బాలుడి కిడ్నాప్.....


వివరాలకు వెళ్లితే.... కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామానికి చెందిన వడ్డే మచ్చప్ప, వడ్డే నర్సింహులు ఇద్దరు స్వయాన అన్నదమ్ములు. వడ్డే మచ్చప్ప లక్ష్మీల దంపతులకు రాజు(28) గోవింద్(22) లు ఇద్దరు కుమారులు. కాగ రాజు(28) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. వడ్డే నర్సింహులకు ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. నర్సింహులు కుమారుడు పవన్ కుమార్(7) కొండాపురం ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్నాడు. గురువారం సాయంత్రం స్కూల్ నుంచి ఇంటికి రావల్సిన పవన్ కుమార్ రాకపోవడంతో తల్లిదండ్రులు వెతకసాగారు. పవన్ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కేటిదొడ్డి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న కేటిదొడ్డి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదే సమయంలో మచ్చప్ప కుమారుడు గోవిందు కనబడకపోవడంతో గోవిందుపై అనుమానాలు వ్యక్తం చేశారు. పోలీసులు మచ్చప్ప కుటుంబ సభ్యులను అదుపులోకి తీసుకుని విచారించారు. శుక్రవారం కేటిదొడ్డి ఎస్ఐ బి.శ్రీనివాసులు ఆద్వర్యంలో కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లాలో గల యాపల్ దిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సిసి కెమెరాలను పరిశీలించారు. సోలార్ పవర్ ప్రాజెక్టు వద్ద గోవిందు బైక్ ను పార్కు చేయడం గుర్తించారు. పోలీసులు సెల్ ఫోన్ నంబర్ ను ట్రేస్ చేశారు. ఈ క్రమంలో సెల్ పోన్ సిగ్నల్స్ ఆధారంగా ఓ పాడు పడిన బావి వద్ద చివరి లొకేషన్ చూపించడంతో దీంతో అనుమానం వచ్చి పోలీసులు బావి వద్దకు వెళ్లి వెతకసాగారు. బావిలో గోవిందు మృతదేహం లభ్యమైంది. గజ ఈతగాళ్ల సాయంతో బావిలో వెతకగా బాలుడి మృతదేహం లభ్యమైంది. ఇద్దరి మృతదేహాలను బయటకు తీసి పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అభం శుభం తెలియని బాలుడ్ని చంపేసి తాను ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో కొండాపురం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

## చెస్ పోటీల్లో ప్రతిభ చాటిన దివిత్ రెడ్డిని అభినందించిన

# తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి



దివిత్ రెడ్డి కుటుంబ సభ్యులతో ఏపీ జితేందర్ రెడ్డి



దివిత్ రెడ్డి ని అభినందిస్తున్న ఏపీ జితేందర్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 20(ప్రభాత ఉదయం) ఇటలీలో జరిగిన అండర్ 8 చెస్ పోటీల్లో పాల్గొని వరల్డ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్న బాలుడు దివిత్ రెడ్డి అడ్డుల ని వారి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి, రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాష్ట్ర క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి జితేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ... బాల్యంలో చిన్నారులు విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితికి చేరుకోవటానికి దోహదపడుతుందన్నారు. నేటి యాంత్రిక జీవితంలో ఉల్లాస అంతమైన బాల్యం చిన్నారులకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. దివిత్ రెడ్డి ని అభినందించిన వారిలో కొత్తకోట మండల సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్,మాజీ టెలికాం బోర్డు సభ్యుడు మూలమల్ల భీమ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కొండ సృజన్ రెడ్డి పాల్గొన్నారు.



ఏపీ జితేందర్ రెడ్డి తో సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, కొండా సుజన్ రెడ్డి

# కేటీఆర్‌కు హైకోర్టులో స్వల్ప ఉరట

మొదటి పేజీ తరువాయి...

డ్యామేజ్ అవుతుందనే ఈ నిర్ణయం జరిగిందని కేటీఆర్ తరపు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 18 నాడు ఫిర్యాదు వస్తే 19 నాడు FIR చేశారు... ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా FIR చేశారన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో అక్రమాలు జరిగినట్టు ప్రాథమిక దర్యాప్తు లేదని వాదించారు. 2023 అక్టోబర్ లో చేసుకున్న అగ్రిమెంట్ పరకారమే FEOకి చెల్లించారని..అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుందని కేటీఆర్ తరపు లాయర్ ప్రశ్నించారు. పబ్లిక్ సర్వెంట్ నేర పూరిత దుష్ప్రవర్తన చేస్తే పీసీ యాక్ట్ పెట్టాలి.. కానీ ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో క్రిమినల్ మిస్ కాండక్ట్ నేర (పూరిత దుష్ప్రవర్తన) ఎక్కడ జరగలేదు..13(1)a, 409 అనే సెక్షన్‌లు వర్తించవన్నారు. 2024లో ఖచ్చితంగా నిర్వహించాలనే ఈ చెల్లింపులు జరిగాయి..కాంగ్రెస్ ప్రభుత్వం FEOకు మిగతా డబ్బులు చెల్లించేందుకు నిరాకరించిందన్నారు. ప్రాథమిక దర్యాప్తు జరపకుండా కేసు రిజిస్టర్ చేయడం చట్ట విరుద్ధమనిఅఫెన్స్ జరిగిందని తెలిసాక మూడునెలల లోపే కేసు రిజిస్టర్ చేయాలన్నారు. 11నెలల తర్వాత కేసు నమోదు చేశారు ..లలిత కుమార్ వర్సెస్ యూపీ కేసులో సుప్రీంకోర్టు ఆర్డర్ ఈ కేసులో వర్తిస్తుందని తెలిపారు.

# మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి...

నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన హైదరాబాద్ మెట్రో రైలులో ఇప్పటివరకు 63 కోట్ల మందికి పైగా ప్రయాణం చేశారు. సగటున ప్రతిరోజు 4.75 లక్షల మంది మెట్రో ప్రయాణం చేస్తుండగా.. గరిష్టంగా 5.63 లక్షల మంది ప్రయాణికులుగా జర్నీ చేసినట్లు గణాంకాలు చెబుతున్నాయి. మెట్రో ప్రాజెక్టుల్లో ఢిల్లీ మెట్రో ప్రథమ స్థానంలో ఉంటే.. హైదరాబాద్ మెట్రో మూడోస్థానంలో కొనసాగుతోంది. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టంలో మెట్రో రైళ్లు బ్యాక్ బోన్‌గా ఉంటున్నాయి. ప్రారంభంలో మెట్రో ప్రయాణాలపై అంతగా ఆసక్తి చూపని నగరవాసులు.. ఆ తర్వాత మెల్ల మెల్లగా మెట్రో ప్రయాణం వైపు మ్నొగ్గు చూపారు. ప్రస్తుతం ఎల్బీనగర్-మియాపూర్, నాగోల్-రాయదుర్గం, జేబీఎస్-ఎంజీబీఎస్ మూడు కారిడార్లలో సేవలందిస్తోంది హైదరాబాద్ మెట్రో. ప్రస్తుతం మూడు కారిడార్లలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువగానే ఉంటోంది. హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమిస్తూ, వేగంగా ప్రయాణించేందుకు ఎక్కువ శాతం మెట్రోను ఆశ్రయిస్తున్నారు. వీరితోడు ఉద్యోగులు, విద్యార్థులు సైతం ప్రయాణాలకు ఇష్టపడుతున్నారు. దీంతో మెట్రో రైలులో సైతం విపరీతమైన రద్దీ ఏర్పడుతోంది. బిజినెస్ వేళల్లో కనీసం కాలు నిలపలేని పరిస్థితి. ప్రస్తుతం ట్రైన్లలో కూర్చుని ప్రయాణాలు చేసేందుకు ఏమాత్రం అవకాశం దొరకడం లేదు. ఈ క్రమంలోనే మెట్రో కంపార్ట్‌మెంట్ల సంఖ్య పెంచాలని ప్రయాణికులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. మెట్రో ప్రయాణికుల రద్దీపై రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రో కోచ్‌ల సంఖ్యను పెంచే యోచనలో ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైల్ 3 కోచ్‌లతో నడుస్తోంది. కావున రద్దీని దృష్టిలో ఉ ంచుకుని అదనపు కోచ్‌లను ఏర్పాటు చేయాలన్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మెట్రోను 3 కోచ్‌లతో నడిపేందుకు డిజైన్ చేసినట్లు తెలిపిన మంత్రి.. దాన్ని 6 కోచ్‌లుగా మార్చేందుకు ప్లాన్ చేస్తున్నామన్నారు.

# ప్రపంచ స్థాయికి ఎదగాలి: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

రాజేంద్రనగర్,డిసెంబరు20(ప్రభాత ఉదయం):2047 నాటికి వ్యవసాయ రంగంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రపంచ స్థాయికి ఎదగాలని విశ్వవిద్యాలయం కులపతి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. భాగస్వాముల అందరితో సమన్వయం చేసుకుంటూ వ్యవసాయ విద్య, పరిశోధన, విస్తరణలో పురోగతి సాధించాలని సూచించారు. రాజేంద్రనగర్ లో రెండు రోజుల పాటు జరగనున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాలకు ఆయన ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రీడా మైదానంలో కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనల్ని ప్రారంభించారు. వివిధ స్టాళ్లను పరిశీలించారు. తర్వాత ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వజ్రోత్సవాల మీనియేచర్ పైలాన్ ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వర్శిటీ ఉపకులపతి అల్దాస్ జానయ్య తో కలిసి ప్రారంభించారు. కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీ గుర్తింపు పత్రాలని ఆ యునివర్సిటీ ప్రతినిధి డాక్టర్ పీవీ వరప్రసాద్ కు అందజేశారు. తర్వాత విశ్వవిద్యాలయం అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులని ఉద్దేశించి ప్రసంగించారు. 60 ఏళ్లుగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ అభివృద్ధికి అసమాన సేవల్ని అందించిందన్నారు. సోనామసూరి, తెలంగాణ సోనా వంటి వంగడాలు రూపొందించిందన్నారు. భవిష్యత్ ప్రణాళికల అమలులో విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సహకారం తీసుకోవాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, రెన్యూవబుల్ ఎనర్జీ వంటి అధునాతన పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగంలోకి విస్తృతంగా తీసుకురావాలని గవర్నర్ సూచించారు. భారతీయ స్టేట్ బ్యాంక్ సహాయంతో విశ్వవిద్యాలయం త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ నీ ప్రారంభించడం అభినందనీయమన్నారు. వ్యవసాయ విద్యని అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఫీజులు తగ్గించడం స్వాగతించదగినదన్నారు. జై జవాన్, జై కిసాన్ అనే నినాదం ఇచ్చిన మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి చేతుల మీద ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం వాతావరణ మార్పులు వంటి కొత్త సవాళ్లని ఎదుర్కొని మంచి భవిష్యత్తు దిశగా అడుగులు వేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

**దేశంలో 10వ ర్యాంకు లోపు ఉండేటట్లు చూడాలి :**

వ్యవసాయ విశ్వ వి ద్యాలయం రజతోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులని ఉద్దేశించి ప్రసంగించారు. 60 ఏళ్ల చరిత్ర కలిగిన విశ్వవిద్యాలయం భవిష్యత్తులో దేశానికి దిక్సూచిగా మారాలన్నారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా డిమాండ్ ఉన్న పంటలు, మన నేల స్వభావానికి తగ్గట్లుగా అనువైన పంటలు, అందుకు అవసరమైన సాంకేతిక సలహాలు, సూచనలను రైతులకు అందించాలని విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలకి ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వ్యవసాయ సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారన్నారు. రైతు బీమా, రైతు రుణమాఫీలతో పాటు సంక్రాంతి తర్వాత రైతు భరోసాను అమలు చేస్తామన్నారు. హార్టికల్చర్, పంటలు, కూరగాయలు పామాయిల్ సాగు పెరగాలన్నారు. బిందు, తుంపర సేద్యం, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు, శీతల గిడ్డంగుల నిర్మాణానికి చేయుతనిస్తామన్నారు. భవిష్యత్తులో పెద్ద సంఖ్యలో వ్యవసాయ పట్టభద్రులు రావాలని వ్యవసాయ రంగంలో అధిక జనాభా నిమగ్నం కావాలని తుమ్మల ఆకాంక్షించారు. దేశ ప్రధానుల చేతుల మీద ప్రారంభమైన విశ్వవిద్యాలయం రైతాంగానికి ఎల్లప్పుడూ చేదోడువాదోడుగా ఉందని ఆయనన్నారు. గత కొన్నేళ్లుగా ఈ విశ్వవిద్యాలయం వెనుకబాటుకి గురి అయింది అని.. దాని అధిగమించి పూర్వ వైభవం తీసుకురావటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని ఉపయోగించుకుని పరిశోధన, విస్తరణ విద్యలో ముందుకెళ్లాలని మంత్రి సూచించారు. రానున్న రోజుల్లో వ్యవసాయ



వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ లోగో ను ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

విశ్వవిద్యాలయం మొదటి 10 ర్యాంకుల్లో నిలవాలని తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అన్ని విధాల తోడ్పాటు అందిస్తుందన్నారు. ప్రతి వ్యవసాయ కళాశాల పరిధిలో ఒక "మోడల్ అగ్రికల్చర్ ఫార్మ్" ను అభివృద్ధి చేయాలన్నారు. వాతావరణ మార్పుల కనుగుణంగా కరి కులమ్ లో రీసెర్చ్ లో మార్పులు తీసుకురావాలని, ఆర్టిఫిషియల్, డిజిటల్ టెక్నాలజీలను వినియోగించుకోవాలని తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.

వజ్రోత్సవ ఉత్సవాల ప్రారంభ సమావేశంలో భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ సభ్యులు రమేష్ చంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత ఉపకులపతి అల్దాస్ జానయ్య తో తనకు పూర్వం నుంచి పరిచయం ఉందని ఆయన నాయకత్వంలో విశ్వవిద్యాలయ అభివృద్ధి పథాన సాగుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గత విజయాలతో సంతృప్తి చెందకుండా భవిష్యత్తు లక్ష్యాల్ని నిర్దేశించుకోవాలన్నారు. నిధుల లభ్యత తగ్గడం వల్ల పరిశోధనలు వెనుకబడుతున్నాయని ఆ విషయంపై దృష్టి సారించాలన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఆహార ధాన్యాల ఉత్పాదక గణనీయంగా పెరిగిందన్నారు. తెలంగాణలో నీటిపారుదల సౌకర్యాలు, ఆహార ధాన్యాలు ఉత్పత్తి బాగా పెరిగిందన్నారు. అయితే కూరగాయలు, ఉద్యానవన పంటలు, పప్పు ధాన్యాలు, నూనె గింజల ఉత్పత్తిలో వెనుకబడి ఉన్నామని దీన్ని అధిగమించాలన్నారు. అదేవిధంగా వ్యవసాయ విద్యనభ్యసించిన వాళ్ళు కేవలం ఉద్యోగాల కోసమే చూడకుండా ఎంటర్ ప్రెన్యూర్ లుగా తయారు కావాలని రమేష్ చంద్ సూచించారు. గతంలో రైతులకి దక్కిన గౌరవం నేడు దక్కడం లేదని తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి అన్నారు. రైతుకి వ్యవసాయానికి మూలమైన విత్తనాలు 90 శాతం ప్రైవేట్ కంపెనీల చేతుల్లోకి వెళ్లడం దురదృష్టకరమని ఆయనన్నారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు, వ్యవసాయ సంక్షేమం ప్రథమ ప్రాధాన్యాలని అందుకు అనుగుణంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పనిచేయాలన్నారు. శాస్త్రవేత్తలు గ్రామాల్ని దత్తత తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో సహకార వ్యవసాయ విధానం అవసరమని కోదండ రెడ్డి అన్నారు.

రైతు సుఖంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భూమి, విత్తనం, నీరు, రైతు చెమట వ్యవసాయానికి ఆధారాలన్నారు. మన వ్యవసాయ విశ్వవిద్యాలయం దేశానికి తలమానికంగా ఉండాలని ఆకాంక్షించారు. పురుగుమందుల రహిత వ్యవసాయం కోసం మనమందరం కృషి చేయాలని పోచారం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయంలో అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సందర్శించడం గొప్ప అనుభవం అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నా రెడ్డి అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పెద్ద సంఖ్యలో ఖాళీలు ఉన్నాయని, వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈమధ్య ప్రధాని 131 కొత్త వంగడాలు విడుదల చేశారని వాటిలో కనీసం మన విశ్వవిద్యాలయం వంగడాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు.



వజ్రోత్సవ సావనీర్ ను ఆవిష్కరిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ వర్మ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య

విద్య, పరిశోధన, విస్తరణల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది వ్యతిరేకిస్తున్నప్పటికీ జన్యు మార్పిడి పంటల సాగు నీ అనుసరించవలసిందేనన్నారు. రాష్ట్రంలో ఉన్న ఇక్రిసాట్, క్రిడా వంటి సంస్థల సహకారం తీసుకోవాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, టెక్నాలజీలని వ్యవసాయ రంగంలో విస్తృతంగా వినియోగించుకోవాలని చిన్నారెడ్డి సూచించారు.

రైతుల కష్టాలు నాటికి నేటికి అలానే ఉన్నాయని మాజీ ముఖ్యమంత్రి, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నాదెండ్ల భాస్కరరావు అన్నారు. ధరల పెరుగుదల, వాతావరణ మార్పులకి అనుగుణంగా రైతులకి చాలా చేయవలసి ఉందని ఆయన అన్నారు. వందేళ్ళ క్రితమే వ్యవసాయంగా ప్రాముఖ్యత గురించి మహాత్మా గాంధీ చెప్పారని మరో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సమరసింహా రెడ్డి అన్నారు. వ్యవసాయానికి అవసరమైన అన్నింటిని రైతులకు అందుబాటులో ఉంచాలని సమరసింహారెడ్డి సూచించారు. 60 ఏళ్ల వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రస్తానాన్ని %ూజీూాఖ% ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. నాటి ప్రధానులు లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ లు, రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి మొరార్జీ దేశాయ్ లు వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చుట్టూ సుమారు 10 భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సంస్థలు ఉన్నాయన్నారు. అదేవిధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వల్ల హైదరాబాద్ విత్తన రాజధానిగా రూపొందిందని జానయ్య వివరించారు. 60 ఏళ్లలో సుమారు 500 వంగడాలని విడుదల చేశామన్నారు. అదేవిధంగా సుమారు 32 వేల మంది గ్రాడ్యుయేట్లు బయటకొచ్చారన్నారు. 12 రాష్ట్రాల్లో సుమారు 3 కోట్ల ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపొందించిన వరి విత్తనాలు సాగు చేస్తున్నారని తెలిపారు. ఇతర పంటల్లోనూ విశ్వవిద్యాలయం రూపొందించిన వంగడాలు విస్తృత వ్యాప్తి పొందాయన్నారు. 21 పేటెంట్లు సాధించామన్నారు అలాగే పౌల్ట్రీ, పశుసంవర్ధక రంగాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యాలయం అపూర్వ ప్రగతి సాధించిందని అల్దాస్ జానయ్య అన్నారు. ఈ సందర్భంగా 60 ఏళ్ల విశ్వవిద్యాలయం ప్రయాణం పై ఒక లఘు చిత్రాన్ని విడుదల చేశారు. అలాగే వివిధ సాగు పద్ధతులపై అనేక ప్రచురణల్ని కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్, వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం రఘునందన్ రావు, కమిషనర్ బి. గోపి, విత్తనాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మన్ బాల్ రాజు, కొండా లక్ష్మణ్ బాపూజీ హార్టికల్చర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డి. రాజి రెడ్డి, రంగారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డి, పద్మశ్రీ గ్రహీతలు చింతల వెంకటరెడ్డి, వై వెంకటేశ్వర రావు, విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతులు రఘువర్ధన్ రెడ్డి, రాఘవ రెడ్డి, పద్మరాజు, వెటర్నరీ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ప్రభాకర్ రావు, పూర్వ అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశ్రమల ప్రతినిధులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కిసాన్ మేళా వేదికపై పలువురు తమ రైతులకు ఈ సందర్భంగా అవార్డులను బహుకరించారు.




వజ్రోత్సవాలలో మాట్లాడుతున్న మాజీ వ్యవసాయ శాఖ మంత్రులు నాదెండ్ల భాస్కరరావు, డీకే సమరసింహారెడ్డి

## రైతుల కష్టాలు తొలగించే విధంగా శాస్త్రవేత్తలు పనిచేయాలి

**మాజీ సీఎం, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నాదెండ్ల**

**వ్యవసాయానికి అవసరమైన అన్నింటిని రైతులకు అందుబాటులో ఉంచాలి: మాజీ వ్యవసాయ శాఖ మంత్రి డీకే సమరసింహారెడ్డి**

రాజేంద్రనగర్, డిసెంబర్ 20(ప్రభాస్ ఉదయం) రైతుల కష్టాలు నాటికి నేటికి అలానే ఉన్నాయని మాజీ ముఖ్యరైతుల కష్టాలు నాటికి నేటికి అలానే ఉన్నాయని మాజీ ముఖ్యమంత్రి, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నాదెండ్లమంత్రి, మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నాదెండ్ల భాస్కరరావు అన్నారు. ధరల పెరుగుదల, వాతావరణ మార్పులకి అనుగుణంగా రైతులకి చాలా చేయవలసి ఉందని ఆయన అన్నారు. వందేళ్ళ క్రితమే వ్యవసాయంగా ప్రాముఖ్యత గురించి మహాత్మా గాంధీ చెప్పారని మరో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సమరసింహా రెడ్డి అన్నారు. వ్యవసాయానికి అవసరమైన అన్నింటిని రైతులకు అందుబాటులో ఉంచాలని సమరసింహారెడ్డి సూచించారు. 60 ఏళ్ల వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రస్తానాన్ని విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య వివరించారు. నాటి ప్రధానులు లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ లు, రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి మొరార్జీ దేశాయ్ లు వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చుట్టూ సుమారు 10 భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి సంస్థలు ఉన్నాయన్నారు. అదేవిధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వల్ల హైదరాబాద్ విత్తన రాజధానిగా రూపొందిందని జానయ్య వివరించారు. 60 ఏళ్లలో సుమారు 500 వంగడాలని విడుదల చేశామన్నారు. అదేవిధంగా సుమారు 32 వేల మంది గ్రాడ్యుయేట్లు బయటకొచ్చారన్నారు. 12 రాష్ట్రాల్లో సుమారు 3 కోట్ల ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపొందించిన వరి విత్తనాలు సాగు చేస్తున్నారని తెలిపారు. ఇతర పంటల్లోనూ విశ్వవిద్యాలయం రూపొందించిన వంగడాలు విస్తృత వ్యాప్తి పొందాయన్నారు. 21 పేటెంట్లు సాధించామన్నారు అలాగే పౌల్ట్రీ, పశు సంవర్ధక రంగాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యాలయం అపూర్వ ప్రగతి సాధించిందని అల్దాస్ జానయ్య అన్నారు. ఈ సందర్భంగా 60 ఏళ్ల విశ్వవిద్యాలయం ప్రయాణం పై ఒక లఘు చిత్రాన్ని విడుదల చేశారు. అలాగే వివిధ సాగు పద్ధతులపై అనేక ప్రచురణల్ని కూడా విడుదల చేశారు.




వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

## ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వండి

రాజేంద్రనగర్, డిసెంబరు 20 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు అర్హులైన ప్రతి ఉద్యోగికి హెల్త్ కార్డులు ఇచ్చే విదంగా చొరవ తీసుకోవాలని కోరుతు శుక్రవారం వర్శిటీ ఉద్యోగ సంఘాల నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకు వినతి పత్రం అందజేశారు. రాజేంద్రనగర్ లో జరిగిన వర్శిటీ వజ్రోత్సవాల సందర్భంగా ఆ సమావేశాలకు హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలసిన నాయకులు వినతి పత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు ఎం.శ్రీనివాస్ యాదవ్, జయరాం, బిక్షపతి, ఎం.ఎ నయీమ్, ఎస్ యాదయ్య మ దిరాజ్ తదితరులు ఉన్నారు.




అవార్డులు పొందిన రైతులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## అవార్డులు పొందిన రైతులు

రాజేంద్రనగర్,డిసెంబరు20(ప్రభాత ఉదయం): వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల సందర్భంగా పలువురు అభ్యుదయ రైతులను వైస్ చాన్సలర్ డాక్టర్ అల్దాస్ జానయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేశారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవాల సందర్భంగా ఈ అవార్డులను అందజేశారు. సన్మాణం అందుకున్న వారిలో పెద్దపల్లి జిల్లా కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం సకినాపూర్ కు చెందిన మేస్రం శ్రీనాథ్, నిజామాబాద్ జిల్లా వడ్డేపల్లి కి చెందిన సిరివేణి పుష్ప, భద్రాది కొత్తగూడెం జిల్లా జిల్లా టేకులపల్లి మండలం, చితోని చిలుక గ్రామానికి చెందిన కవలల సేద్యం, జనగాం జిల్లా రఘునాథపల్లి మండలం, కన్నాయిపల్లి గ్రామానికి చెందిన ఎం.యాదగిరి, మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కంచన్ పల్లి గ్రామానికి చెందిన ఎస్.లక్ష్మి. నల్గొండ జిల్లా చందం పేట్ మండలం, పోలేపల్లి గ్రామానికి చెందిన ఎల్ పద్మారెడ్డి, వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం అమ్రాది గ్రామానికి చెందిన జోగు నాగన్న, నాగర్కర్నూల్ జిల్లా తాడూరు మండలం, యత్మతాపూర్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి లక్ష్మీ లు ఉన్నారు.

## మైనర్ బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారం చేసిన కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు

బుద్వేల్, డిసెంబరు 20(ప్రభాత ఉదయం): మైనర్ బాలికను కిడ్నాప్ చేసి ఆ బాలిక పై అత్యాచారం చేసి చంపాలని ప్రయత్నించిన ఇద్దరికి జీవిత ఖైదు తో పాటు జరిమాన విదిస్తు రంగారెడ్డి జిల్లా ఫోక్సో యాక్ట్ కోర్టుల స్పెషల్ సెషన్స్ జడ్జీ శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ వెంకట్రామిరెడ్డి తెలిపారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... అప్పటి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ (ప్రస్తుతం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ) పరిధిలోని ఆరాం ఘర్ ఏరియాలో 2020 జనవరి 22న మైనర్ బాలికను షేక్ జాఫర్. షేక్ నయీమ్ అనే వ్యక్తులు కిడ్నాప్ చేసి అత్యాచారం చేశారు. అనంతరం ఆ జాలికను చంపాలని ప్రయత్నించారు. ఆ కేసులో బాలిక తప్పించుకుని కుటుంబ సభ్యులతో కలసి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఈ కేసులో రంగారెడ్డి జిల్లా కోర్టుల కు చెందిన న్యాయమూర్తి పి.అంజనేయులు ఇద్దరు నేరస్తులు అయిన షేక్ జాఫర్, షేక్ నయీమ్ లకు జీవిత ఖైదు విధించడం తో పాటు ఒక్కొక్కరికి రూ. 16వేల చొప్పున జరిమాన విధించారు . ఈ కేసులో పరి శోదన అవికారిగా ఉన్న అప్పటి రాజేంద్రనగర్ ఏసీపీ అశోక్ చక్రవర్తి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లను అధికారులు అభినందించారు.



షేక్ జాఫర్, షేక్ నయీంలు




రాజేంద్రనగర్ లో మహిళలతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి

## అమిత్ షాపై చర్యలు తీసుకోవాలి

రాజేంద్రనగర్, డిసెంబరు 20 ( ప్రభాత ఉదయం): పార్లమెంట్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించే విదంగా మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామ చేయాలని యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అద్యక్షుడు కొండకళ్ల నాగేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం అత్తాపూర్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని చేతపట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షా ను భర్తరఫ్ చేయాలన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక వర్గం కోసం పాటుపడిన వ్యక్తి కాదని, యావత్ దేశ ప్రజల అభ్యున్నతి కోసం కష్టపడిన మహనీయుడన్నారు. అలాంటి మహనీయుని అవమారపరిచే విదంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. అమిత్ షా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేసి ఆయన వై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు.



అత్తాపూర్ లో నిరసన వ్యక్తం చేస్తున్న యువజన కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండకల్ల నాగేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్‌లో నిరసన చేపట్టిన**

**మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సదాలక్ష్మి**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యకురాలు ఎ.సదాలక్ష్మీ అన్నారు. ఈ మేరకు ఆమె శుక్రవారం రాజేంద్రనగర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానా, ఫర్జానా, లక్ష్మీ, సత్యమ్మ, బాలమని, శోభ, దళిత నాయకులు పత్యార నరసింహ, గొడుగు సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ సమాచారాన్ని అందజేసిన కొర మండల్ ఇంటర్నేషనల్



మహిళా రైతులతో కోరమాండల్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జివి సుబ్బారెడ్డి




కోరమాండల్ ఇంటర్నేషనల్ సేవలను తెలుసుకుంటున్న విద్యార్థులు

రాజేంద్రనగర్, డిసెంబరు20(ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకల సందర్భంగా కొరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ స్టాల్ ఏర్పాటు చేసింది. కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, వ్యవసాయ రంగంలో ప్రత్యేకమైన గ్రేడ్ ఎరువుల గురించి రైతులకు తెలియ చేసింది. గోదావరి కార్బన్ ప్లస్, కే-రిచ్ , ఎన్-రిచ్ వంటి జైవిక ఎరువులను గురించి వివరించారు కొర మండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ తాజా సాంకేతికతను ఉపయోగించి తయారు చేసిన గ్రోమోర్ నానో డీఏపీ గురించి వివరించింది. ఈ నానో డీఏపీ టెక్నాలజీతో సంప్రదాయ కాంప్లెక్స్ డీఏపీ వినియోగాన్ని 25 శాతం వరకు తగ్గించవచ్చన్నారు. ఈ సమావేశంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ సుబ్బా రెడ్డి పాల్గొని రైతులకు సమాచారాన్ని అందజేశారు. సంస్థ వ్యవసాయ సమాజానికి అందిస్తున్న సేవలను, అలాగే వ్యవసాయంలో మహిళల ప్రాధాన్యతను వివరించారు. ఇటీవల కొరమండల్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రోమోర్ డ్రైవ్ పేరిట డ్రోన్ సేవలను కూడా ప్రారంభించిందన్నారు.




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, మాజీ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి ని సన్మానిస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు సామ ఇంద్రపాల్ రెడ్డి , ఎన్.దనుంజయ, సరికొండ వెంకటేశ్ తదితరులు



రాజేంద్రనగర్ కు వచ్చిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



జలమండలి ఎండి అశోక్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

## మంచినీటి సమస్యలపై జలమండలికి ఎండి అశోక్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 20(ప్రభాత ఉదయం) మల్కాజి నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని శుక్రవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డిని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు.శుక్రవారం ఖైరతాబాద్ లోని ఎలమండలి కార్యాలయంలో యం.డి.అశోక్ రెడ్డిని కలిసి మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యల పరిష్కారానికై చర్చించి వినతిపత్రం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందజేశారు. మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో ప్రశ్నాత్మకంగా మారిన, గ్రీన్ ల్యాండ్స్ ఎన్క్లేవ్,గంగా అవెన్యూ, శ్రీనివాసిక శాన్వి విల్లాస్ , కాశీ పురం, ఎం.హెచ్.ఆర్.కాలనీ, ఎం.ఈ.ఎస్ కాలనీ ఈ ఏడు కాలనీల డ్రైన్ అవుట్లెట్ మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ సమస్య, నెరేడ్మెట్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో గత దశాబ్ద కాలం నుండి మంచి నీటి కనెక్షన్లు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యం, గౌతమ్ నగర్ , మల్కాజిగిరి , ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ల ప్రజలకు మంచినీటిని సమగ్రంగా అధించి, మంచి నీటి కష్టాలు తీర్చేందుకు.. మహీంద్రహిల్స్ లో 5 ఎం ఎల్ కెపాసిటి గల రిజర్వాయర్ నిర్మించాలని కోరారు. నియోజకవర్గంలోని 9 డివిజన్లలో అత్యవసరంగా చేయవలసిన పనులకు 250కోట్లు మంజూరు చేయాలన్నారు. అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ తీసుకెళ్లడం జరిగింది.ఎమ్మెల్యే ప్రస్తావించిన సమస్యల పై ముఖ్యమంత్రితో సహా సంబంధిత మంత్రులు కూడా సానుకూలంగా స్పందించి త్వరలోనే పనులు కార్యరూపం దాల్చనున్నాయని సమాధానం ఇచ్చారు. సమస్యల పరిష్కారానికిఎమ్మెల్యే చేస్తున్న కృషికి కొనసాగింపుగా శుక్రవారం జలమండలి యం.డి.అశోక్ రెడ్డి ని తన కార్యాలయంలో కలిసి అపరిష్కృతంగా ఉన్న పనులను ప్రారంభించాలని, రానున్న ఎండాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేయాలని కోరారు.



## గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి:

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర గౌడ్

కూకట్పల్లి,డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం) ప్రతి సంవత్సరం ముస్లిం మాసాల ప్రకారం రబ్బీసాని మాసంలో దర్గ వద్ద గ్యార్మీ పండుగను, హిందువులు, ముస్లింలు మమేకంగా ఘనంగా జరుపుకుంటారని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గ్యార్మి పండుగ పురస్కరించుకుని అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈద్గా నందు నిర్వహించిన ఉత్సవాల్లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఒకరి ఇంటి వద్ద నుండి సందల్ ఊరేగింపుతో దర్గా వద్దకు చేరుకుని ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుండి జెండా దర్గా వద్దకు తీసుకువచ్చి దర్గా వద్ద నిలుపుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన సత్యం గౌడ్, కావూరి ప్రసాద్, వాసు, నవీన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, నవాజ్,కైజర్, సయ్యద్, రెహ్మాన్, సుల్తాన్, అబ్దుల్, కలీల్, అలహాబాక్ష, ముస్తఫా, షఫీ, సోయల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్తిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదు

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్...

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం) కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కొంపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ప్రజల తాగు నీటి కోసం 2017 లో నిర్మించిన వాటర్ ట్యాంకులను ఎలాంటి సమాచారం అందించకుండా కాంట్రాక్టర్ కూలగొట్టిన తీరును మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ తీవ్రంగా ఖండించారు. అనంతరం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మిత తనిఖీ చేసి విద్యార్థులకు మరుగుదోడ్లు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపెల్లి గ్రామ మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కావాలి గోపాల్, పూర్ణచంద్రరావు, అశోక్ రెడ్డి, దశరథ్, ఆంజనేయులు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, ఖదీర్, నవీన్ ముదిరాజ్, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న చంద్రారెడ్డి

శంషాబాద్, డిసెంబర్ 20( ప్రభాత ఉదయం) శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొడిగంటి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైలం మల్లన్న దర్శించుకున్నారు. ఇటీవల చంద్ర రెడ్డి కూతురు వివాహం ఘనంగా నిర్వహించారు. వివాహ అనంతరం నూతన దంపతులతో పాటు కుటుంబ సభ్యులందరూ కలిసి స్వామివారిని దర్శించుకున్నారు.

# ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు






### పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలలో విసిబుల్ పోలీసింగ్ ను మరింత పెంచాలి

### గట్టు పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(ప్రభాత ఉదయం)గ్రామాల లో విజిబుల్ పోలీంగ్ ను పెంచీ మరింత నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు పోలీస్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. వార్షిక తనీఖీల్లో భాగంగా శుక్రవారం గట్టు పోలీస్ ను జిల్లా ఎస్పీ తనీఖీ చేసారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ గారు స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును,రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని ఎస్పీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు ,నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు ఎస్పి, ఎస్సై ను అడిగి తెలుసుకున్నారు. మరియు స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను , స్టేషన్ పరిసరాలను, మెన్ బ్యారక్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. సైబర్ నేరాలకు సంబంధించిన వివరాలు పరిశీలించి ఫ్రిజ్ అయిన అమౌంట్ ను కోర్టు అనుమతీ ద్వారా బ్యాంకర్లతో మాట్లాడి బాధితులకు అందజేయాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది తో ఎస్పి మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలన్నారు . నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని చట్టాలను అతిక్రమించి చర్యలకు పాల్పడే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్టే షన్ పరిధిలో జరిగే ప్రతి విషయం ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవరమని, బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు. గ్రామాలలో బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బంది విసబుల్ పోలిసింగ్ ను మరింత పెంచాలని సూచించారు.%జజుశీ% లు తమకు కేటాయించిన గ్రామం లో పూర్తి నిఘా ఉంచాలని, గ్రామాలలో రౌడి షీటర్లు , సస్పెక్ట్ లను తరచు తనిఖీలు చేస్తూ ఉండాలనీ, గ్రామం లోకి ఎవరైన కొత్తవారు వస్తున్నారా, ఏ పనీ పై వస్తున్నారు, ఏమైన నేరాలు జరిగేందుకు అవకాశం ఉందా వంటి విషయాలు ముందస్తుగా తెలుసుకోవాలన్నారు. ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని, సరి హద్దు గ్రామాలలో %భణూ% , ఇసుక, ఇతర అక్రమ రవాణ పై నిఘా ఉంచి పట్టకోవాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ లో మొక్కను నాటి స్టేషన్ ఆవరణ లో పర్యావరణాన్ని సంరక్షించాలని ఆదేశించారు. అదే సమయంలో పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు తో జిల్లా ఎస్పీ గారు స్వయంగా పిటిషన్ ను స్వీకరించి కేసును త్వరగ చెదించడం గురించి ఎస్సై మల్లేష్ కు తగు సూచనలు చెయ్యడం జరిగింది.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతదూరమైన వెళ్తా

ఎమ్మెల్యేగా మూడుసార్లు గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సదా రుణపడి ఉంటా...

కబ్జా చేశానని నిరూపిస్తే దేనికైనా సిద్ధం...

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ ఆరేకపూడి గాంధీ...

కూకట్పల్లి,డిసెంబర్ 20 (ప్రభాత ఉదయం) తనకు నియోజకవర్గ అభివృద్ధి మీద తప్పా మరే అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం లేదని, అభివృద్ధి పనులు తప్పా పైరవీల గూర్చి నేనెప్పుడూ ఏ ముఖ్యమంత్రి దగ్గరకు ఒక్క కాగితం తీసుకుపోలేదని, ఆ అవసరం కూడా లేదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ ఆరేకపూడి గాంధీ స్పష్టం చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి రూ.1606 కోట్ల నిధులు కేటాయించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ,నా తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి కై రూ. 1606 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామి తీర్చిదిద్దుతామని తెలియచేసారు.

### శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రూ.1606 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన అభివృద్ధి పనులు

1. మల్టీ లెవెల్ ఫ్లై ఓవర్/ గ్రేడ్ సపరేటర్స్ 3 జంక్షన్స్ రూ.837.00 కోట్ల రూపాయలతో జంక్షన్ల అభివృద్ధి.

2.రూ. 39.00 కోట్ల రూపాయలతో సీపీ సైబరాబాద్ కార్యాలయం నుంచి గచ్చిబౌలి జంక్షన్ వరకు 215 అడుగుల రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు చేపట్టబోతున్నాం.

3. రూ.31 కోట్ల రూపాయలతో అంజయ్య నగర్ నుండి రాంకీ టవర్ వరకు 150 అడుగుల రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులు.

4. రూ. 45 కోట్ల రూపాయలతో ఎన్హెచ్ 65 నుండి అమీన్పూర్ వరకు 150/100 అడుగుల రోడ్డు విస్తరణ మరియు అభివృద్ధి పనులు.

5. రూ.530 కోట్ల రూపాయలతో మియాపూర్ చౌరస్తా నుండి నుండి ఆల్విన్ చౌరస్తా వరకు 6 లేన్ బై డైరెక్షనల్ ఫ్లైఓవర్, లింగంపల్లి నుండి గచ్చిబౌలి వరకు 3 లేన్ యూని డైరెక్షనల్ అండర్ పాస్ నిర్మాణం.

6.రూ. 124 కోట్ల రూపాయలతో శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్లో ఆర్ఓబి నిర్మాణం పనులకురూ.1606.00 కోట్ల రూపాయల నిధులు మంజూరి చేయడం జరిగిందని పిఎస్సి ఛైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. అదేవిధంగా ప్రగతి నగర్ నుండి జేఎన్టీయూ వరకు, ఉషాముళ్లపూడి రోడ్డు విస్తరణ, అభివృద్ధి కోసం



రూ. 1000 కోట్లు కేటాయించాలని, సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అపర్ణ నుండి గంగారం, శ్రీదేవి రోడ్డును కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గాంధీకి అభివృద్ధి ఎజెండా మినహా, అవినీతి ఎజెండా లేదని, తాను గత 11 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్నానని, తన దగ్గరకు వచ్చిన ఏ ఒక్కరిని ఏ పార్టీ అని అడగకుండా పనులు చేశానని, మచ్చలేని మనిషిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. నన్ను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు సదా రుణపడి ఉంటానని అన్నారు. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. నాపై కావాలని బురద చల్లేందుకు ఎవరు ప్రయత్నించినా సహించనని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతదూరమైన వెళ్తా.. అవినీతి ఆరోపణలు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని, నా మీద దుష్ప్రచారం చేయడం మానుకోండని హితవు పలికారు.

### అరగుంట కబ్జా చేశానని నిరూపిస్తే దేనికైనా సిద్ధం... పిఎసి ఛైర్మన్ గాంధీ...

తాను కబ్జాలకు పాల్పడినట్లు ఓ వార్తా పత్రికలో వచ్చిన కథనంలో ఎలాంటి నిజం లేదని, తాను కబ్జా చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ ఆరేకపూడి గాంధీ ప్రకటించారు. తాను గతంలోనే 33 ఏండ్ల చరిత్ర కలిగిన భూమి ని ప్రభుత్వ నిబంధనలకు లోబడి భూమిని కొనుగోలు చేశానని అన్నారు. నిన్న 30 ఎకరాల కబ్జా అని రాసిన వారే ఇవాళ 6 ఎకరాల కబ్జా అని రాశారని, అది రేపటికి 4 ఎకరాలు అవుతుందని వారు రాసింది వారికే స్పష్టతలేదని అన్నారు. తాను కొనుగోలు చేసిన డాక్యుమెంట్లను, ఇతర కాగితాలను మీడియా ముందు ఉంచారు. ఎక్కడైనా తాను నిబంధనలకు విరుద్ధంగా భూమిని పొందినట్లు కానీ, అవినీతికి పాల్పడినట్లు కానీ నిరూపించక పోతే సంబంధిత పత్రికపై, అలాగే అవాస్తవాలు ప్రసారం చేసిన ఎంతటి వారైనా వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, క్రిమినల్ కేసులు, పరువునష్టం దావా కేసు వేస్తానని పిఎసి ఛైర్మన్ గాంధీ స్పష్టం చేశారు.

## బార్ అసోసియేషన్ నిరసనకు బిజెపి మద్దతు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా కోర్టు సముదాయ నిర్మాణ స్థలం విషయంలో జిల్లా కోర్టు ముందు న్యాయవాదులు చేస్తున్న 3వ రోజు నిరసన దీక్ష కు శుక్రవారం బీజేపీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ...గద్వాల న్యాయవాదలు చేస్తున్న నిరసన సమంజసమైనదిగా తమ పార్టీ భావిస్తున్నదన్నారు. అదే సమయంలో న్యాయవాదులు, కక్షిదారుల రక్షణ మరియు ప్రజల అవసరాలన కూడా దృష్టిలో ఉంచుకొని ఈ నిరసనకు మద్దతు ఇవ్వాలని పార్టీ నిర్ణయించిందన్నారు. జిల్లా కోర్టు భవన సముదాయం అనంతపురం గుట్టల్లో ప్రజలకు అందుబాటులో లేని స్థలంలో నిర్మించవద్దని జిల్లా కేంద్రం పీజెపి క్యాంపులో కలెక్టర్ జిల్లా ఎస్పీ కార్యాలయాలతో పాటు న్యాయస్థాన భవనాలను నిర్మించాలని అన్నారు. కక్షిదారులకు ఏమాత్రం ఉపయోగం, రక్షణ సౌకర్యాలు, వసతులు లేని నిర్మాణస్యమైన గుట్టల ప్రాంతంలో నిర్మించాలని పూనుకోవడం దారుణమైన విషయమని అన్నారు. పీజెపి క్యాంప్ కార్యాలయ స్థలంలో కోర్టు సముదాయాన్ని నిర్మిస్తే కక్షిదారులకు రవాణా సౌకర్యం సులభంగా ఉంటుందని కోర్టుతోపాటు, కలెక్టర్ కార్యాలయం ,ఎస్పీ కార్యాలయం అందుబాటులో ఉంటుంద





న్నారు. గతంలో డికె అరుణ 1,600 మంది పేదలకు ఇచ్చిన స్థలంలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా మెడికల్ కళాశాల నిర్మించి ప్రజల ఉసురు తీసుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎక్బోటే,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బలిగేరా శివారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, ఐటి సెల్ జిల్లా కన్వీనర్ చిత్తారి కిరణ్, బిజే ప్రధాన కార్యదర్శి తరుణ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ అనిల్, సీనియర్ నాయకులు డబ్బిలేటి నరసింహ,ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.




## సమానత్వాన్ని నిరాకరిస్తున్న అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20(ప్రభాత ఉదయం)పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ను అవమానించి, దేశ ప్రజల సమానత్వాన్ని నిరాకరించిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను పార్లమెంట్ నుండి వెంటనే బర్త రఫ్ చేయాలని సిపిఎం ధరూర్ మండల నాయకులు మోష డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం ధరూరు మండల కేంద్రంలో అమిత్ షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అంటే దేశ సమానత్వాన్ని నిరాకరించడమేనని అన్నారు. మను వాదాన్ని నరనరాన జీర్ణించుకొని అట్టడుగు జాతి ప్రజలకు వారి హక్కులను నిరాకరిస్తూ స్వేచ్ఛ,స్వాతంత్ర్య లపై ఉక్కు పాదాన్ని మోపుతున్న బిజెపి నాయకులు, ప్రతి సందర్భంలో అంబేద్కర్ పై విషం చిమ్ముతూనే ఉన్నారని అన్నారు. చట్టబద్ధ రాజ్యాంగ బద్ధ పదవులకు విలువ ఇవ్వని బిజెపి నాయకులు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా ఆ పదవులలోకి వచ్చారనే విషయాన్ని సైతం మరిచారని విమర్శించారు. ఇటువంటి వ్యక్తులకు పార్లమెంట్ లో ఉండే అర్హత లేదని, కాబట్టి తక్షణమే అమిత్ షా ను పార్లమెంట్ నుండి బర్తరఫ్ చేసి ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్ నరసింహ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కరేప్ప, మండల నాయకులు హుజురప్ప, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లాస్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలలో కొత్తకోట విద్యార్థికి వెండి పతకం

కొత్తకోట, డిసెంబర్ 20(ప్రభాత ఉదయం)ఈనెల 19 తేదీ నాడు మహబూబ్నగర్లోని మినీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ బాక్సింగ్ ఈవెంట్లో అండర్ 14 సంవత్సరాల 48 కేజీల విభాగంలో కొత్తకోటకు చెందిన ఎస్కె బాబా అజ్మీర్ వెండి పతకం సాధించారు ఈ విద్యార్థిని సీఎం కప్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేం ధీర జాయింట్ కలెక్టర్ సురేంద్ర ప్రతాప్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ వైస్ చైర్మన్ డిస్టిక్ యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాసులు జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ శారదాబాయి తదితరులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు గెలుపొందిన విద్యార్థి ఎస్కె బాబా అజ్మీర్ ను డివైస్ ఓ శ్రీనివాసులు సెక్రటరీ శారదాబాయి డిస్ట్రిక్ట్ సెక్రటరీ సీనియర్ కోచ్ నర్సింహులు అహ్మద్ పలువురు అభినందించడం జరిగింది అని అబ్దుల్ నబీ తెలిపారు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.